RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 216 పేజీలు - 08 గురువారం 02 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

## - ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి

- శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని మిగతా2లో...




# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకెళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పిలుపు

**తొలి అక్షరం/అనంతపురం,జూలై 01 :** ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మిగతా2లో...



# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

## అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షాసమావేశాన్ని మిగతా2లో...

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త

# భాగస్వామ్యం

- ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
- అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలి యన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు.అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త మిగతా2లో...

# రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

## - తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ మిగతా2లో...

# చర్చకు సిద్ధమే...

## - దమ్ముంటే తేదీ, స్థలం, సమయం చెప్పు

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రతిసవాల్

ప్రభుత్వ వైఫల్యాలు నిరూపించకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా

అబద్ధాలు ఆపి ?ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలు, రైతన్నల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి ఏ అంశంపైనైనా ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. దమ్ముంటే తేదీ, స్థలం, సమయం చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రతిసవాల్ విసిరారు. వరంగల్, హైదరాబాద్‌లో అసెంబ్లీ, బోధి పెవిలియన్, ప్రెస్‌క్లబ్, అశోక్‌నగర్ చౌరస్తా ఎక్కడికైనా తానే స్వయంగా వస్తానని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపైనా, మిగతా2లో...

## రైతుల పేరుతో కొత్త డ్రామాలకు

# తెరతీసారు

- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- వైఫల్యాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్





# ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

- నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి
- డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య మిగతా2లో...

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ



# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు.

గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందిం చడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిం చేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించా రు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షం లో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

# చర్చకు సిద్ధమే...

(మొదటి పేజీ తరువాయి)

రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గణాంకాలతో సహా నిరూపించడంలో తాను విఫలమైతే అక్కడికక్కడే రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబం, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపిడీ వల్లే తెలంగాణ దివాలా తీస్తున్నదని విమర్శించారు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదంటున్న రేవంత్ రెడ్డి, 72 సార్లు ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి రేవంత్ రెడ్డి నిత్యం అబద్ధాలు చెప్తున్నారని అన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2023 వరకు తెలంగాణ అప్పు రూ.3.50 లక్ష?ల కోట్లని పార్లమెంటులో కేంద్రం చెప్పిందన్నారు. ఇందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పు రూ.72 వేల కోట్లు, కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన అప్పు రూ.2.78 లక్షల కోట్లని వివరించారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి రూ. 8.11 లక్షల కోట్లు అప్పు చేశారంటూ నిత్యం అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అప్పులే కాకుండా రాష్ట్ర ఆదాయంతో పాటు అప్పులకు కడుతున్న వడ్డీ లెక్కలపైనా సీఎం తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం చెప్పింది నమ్మాలా?, కాగ్ చెప్పింది నమ్మాలా?అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికే రూ.1.13 లక్ష?ల కోట్లు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. రైతు బంధు ఇవ్వకుండా, సంపూర్ణ రుణమాఫీ చేయకుండా, కౌలు రైతులకు, రైతు కూలీలకు చెప్పిన ఆర్థిక సహాయం చేయలేదన్నారు. రైతాంగానికి బాకీ పడ్డ రూ.1.13 లక్ష?ల కోట్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఎకరానికీ రైతుభరోసా ఆశీర్వాద సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. రైతాంగానికి, విద్యార్థులకు, మహిళలకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ రాహుల్ గాంధీకి మాత్రం రూ.వెయ్యి కోట్లు ఇస్తానంటూ రేవంత్‌రెడ్డి చెప్తున్నారని తెలిపారు.ఆ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. డబ్బుల్లేవంటూనే రూ.200 కోట్లతో సీఎం క్యాంపు కార్యాలయాన్ని నిర్మించుకున్నారని అన్నారు. యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అబద్ధాలు మాట్లాడ్డం ఆపి ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టిపెట్టాలని హితవు పలికారు. రాష్ట్రం గురించి అడ్డగోలుగా మాట్లాడి ప్రజల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దని కోరారు. రానున్న రోజుల్లో బాహుబలి సినిమాలో భల్లాల దేవునికి పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఆయన నమ్మిన హిట్లర్‌కి ఎలాంటి ముగింపు కలిగిందో అలాంటి ముగింపునే ప్రజలు రేవంత్ రెడ్డి రాజకీయ జీవితానికి ఇస్తారని అన్నారు. ఆయన అభద్రతాభావంలో ఉన్నారని చెప్పారు. రూ.15 లక్ష?లు ఇస్తానని మోడీ, రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తానని రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు. కృష్ణా, గోదావరి జలాలను గురుదక్షణ కింద చంద్రబాబుకు అప్పగించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. 280 ఎకరాల భూమిని కొల్లగొట్టేందుకు ప్రభుత్వం మెట్రో రైల్‌ను స్వాధీనం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, విప్ కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్యే ఏ జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ అధ్యక్ష?ులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు తుంగబాలు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ రాకేశ్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

# రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01 :** శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.


2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా?

లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు.

ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూ పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చిం చేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపై నైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.

# ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)



సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటల్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసు కొస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డా. దే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ఎఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు.ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుకూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సమీక్షాసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.


# బిజెపి ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా.. కాంగ్రెస్‌ను 'ఢీ' కొట్టలేదు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** బిజెపి ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తమ పార్టీని 'ఢీ' కొట్టలేదని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ముక్త్ భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. బిజెపి నేతలు ఓట్ల దొంగలని, తమ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సీటునూ చోరీ చేశారని ఆయన మండిపడ్డారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి అవకాశం లేదని, అవసరమూ లేదని అన్నారు. మూడు రోజుల పర్యటనలో ఏం చేశారని, కనీసం పరిస్థితుల మీద, కుల సమీకరణల మీద ఉద్యమం మీద అవగాహన ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఏఐసిసి అగ్ర నేత సోనియా గాంధీ వల్ల, వేల మంది ప్రాణ త్యాగం వల్ల రాష్ట్రం సాకారం అయ్యిందని ఆయన పునరుద్ఘాటించారు.

# తొర్రూర్‌లో ఘనంగా తూర్పాటి శివగోపాల్ కుమార్తె వివాహం

● హాజరైన ప్రముఖులు, బంధుమిత్రులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూలై 1:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో బుధవారం తూర్పాటి వారి ఇంట్లో పెళ్లి సందడి ఘనంగా నెలకొంది. కంటెపాలెం రోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి శివగోపాల్ కుమార్తె వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు దీవెనలు అందించిన వారిలో 'తొలి అక్షరం' రాష్ట్ర బ్యూరో, తొర్రూర్ ప్రతినిధి, సీనియర్ జర్నలిస్ట్ పస్తం సాంబ - లక్ష్మిసార దంపతులు ఉన్నారు. వివాహ వేడుకలో పాల్గొని కొత్త జంటను ఆశీర్వదించిన వారిలో నర్కుటి అబ్బస్వామి దంపతులు,తుర్పాటి జీవ, కిన్నెర సమ్మయ్య,వధువు పెద్దనాన్న తూర్పాటి పున్నం వెంకన్న - పద్మ దంపతులు,చిన్న బాబాయ్ తూర్పాటి శీను - ఉమా దంపతులు,నానమ్మ తూర్పాటి చంద్రమ్మ,వీరితో పాటు తూర్పాటి శివగోపాల్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివాహ వేడుకను విజయ వంతంచేశారు. పెళ్లికి వచ్చిన అతిథులందరికీ తూర్పాటి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చౌటుప్పల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డికి ఏడాది సస్పెన్షన్

**తొలి అక్షరం/చౌటుప్పల్ జూలై 1:** చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం ఏజీపీగా విధులు నిర్వహిస్తున్న అడ్వకేట్ వాకిటి నరసింహారెడ్డిను బార్ అసోసియేషన్ సభ్యత్వం నుంచి ఒక సంవత్సరం పాటు (05-05-2026 నుంచి 04-05-2027 వరకు) సస్పెండ్ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేశ్ మరియు ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. వారి ప్రకారం, 26-03-2026న జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఓటమి అనంతరం, ఎన్నికల నిర్వహణపై మరియు ఎన్నికల అధికారులైన సీహెచ్ రాధాకృష్ణరావు, కానుగుల వెంకటయ్యలపై ఆధారరహిత ఆరోపణలు చేస్తూ, పత్రికలు మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా అసత్య ప్రచారం నిర్వహించినట్లు ఫిర్యాదులు అందాయి. ఈ



ఫిర్యాదులపై 06-04-2026న జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నలుగురు సీనియర్ న్యాయవాదులతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నోటీసు జారీ చేసినప్పటికీ సమాధానం అందకపోవడంతో విచారణ పూర్తి చేసి 04-05-2026న తన నివేదికను సమర్పించింది. అనంతరం 05-05-2026న జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదంతో వాకిటి నరసింహారెడ్డిని ఏడాది పాటు సస్పెండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని 10-06-2026న బార్ అసోసియేషన్ నోటీస్ బోర్డులో ప్రదర్శించడంతో పాటు, సంబంధిత తీర్మాన ప్రతులను బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ లా సెక్రటరీ, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్లకు 11-06-2026న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపించినట్లు వెల్లడించారు. అలాగే ఆయనను ఏజీపీగా కొనసాగించకూడదని కూడా సంబంధిత అధికారులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో న్యాయవ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, న్యాయవాదుల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసే వారికి ఈ చర్య గుణపాఠంగా నిలుస్తుందని బార్ అసోసియేషన్ పేర్కొంది. బార్ అసోసియేషన్ పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు మరియు పలువురు అడ్వకేట్లు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డిపై విమర్శలు మానుకోండి, తెలంగాణలో తులసి వనంలో గంజాయి మొక్క రేవంత్ రెడ్డి

● ఢిల్లీ మాధవరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్ మండలం



**తొలి అక్షరం/చౌటుప్పల్ జూలై 1:** మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించగా, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తోందని ఆరోపించారు. జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తవుతున్నా ప్రస్తుత మంత్రులు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని విమర్శించారు. రెండేళ్లలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజల్లో నమ్మకం ఉందని, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. జగదీష్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలని, లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం.. వైద్యులకు త్రినిటీ విద్యార్థుల ఘన సన్మానం







**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 1:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రినిటీ విద్యాసంస్థల 9వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి, తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) సందర్శించి వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పాండురంగం ఆధ్వర్యంలో వైద్యులకు శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపించి, మనీ ప్లాంట్ మొక్కలను అందజేశారు. అనంతరం ఆసుపత్రి పనితీరు, వైద్య సేవల గురించి విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు. తంగడపల్లి పీహెచ్‌సీలో డాక్టర్ కాటమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "దేవుడు జీవాన్ని ప్రసాదిస్తే... వైద్యుడు పునర్జన్మనిస్తాడు" అని పేర్కొన్నారు. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు నిద్రాహారాలు మాని సేవలందిస్తారని, సమాజంలో వైద్య వృత్తికి ఎంతో గొప్ప స్థానం ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే ఉత్తమ వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బి. కృష్ణారావు, డైరెక్టర్ & ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జీని మంజుల, వైద్యులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 1:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 13వ వార్డులో మహిళల అభ్యున్నతికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కాల కుమార్ గౌడ్, మార్గం నర్సింహ యాదవ్, మొగుదాల రాములు, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, బయ్య సంపత్, మొగుదాల రాకేష్ గౌడ్, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జూలై 2 బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి: వీరమల్ల కార్తీక్ గౌడ్




**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 1:** ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పాత విధానంలోనే కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపు మేరకు జూలై 2న నిర్వహించే రాష్ట్రవ్యాప్త కాలేజీల బంద్‌ను చౌటుప్పల్‌లో విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలలన్నీ బంద్‌లో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కీలకమని పేర్కొన్న ఆయన, పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, పాత విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు, బీసీ సంఘాల నాయకులు ఉద్యమానికి సంపూర్ణ సహకారం అందించి చౌటుప్పల్‌లో బంద్‌ను విజయవంతం చేయాలని వీరమల్ల కార్తీక్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.


# రెండేళ్ల క్రితమే ఆక్రమణలు గుర్తింపు... ఇంకా ఎందుకు చర్యలు లేవు?

## ఎర్రచెరువుపై ఇరిగేషన్ శాఖ నివేదిక బుట్టదాఖలా?

### RTIలో వెలుగులోకి వచ్చిన అధికారిక పత్రాలు... రెవెన్యూ శాఖ స్పందనపై ప్రశ్నలు

**తొలి అక్షరం/ఖమ్మం జూలై 1:** తల్లాడ మండలం నరసింహారావుపేట గ్రామంలోని ఎర్రచెరువు ఆక్రమణల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇరిగేషన్ శాఖ రెండేళ్ల క్రితమే చెరువులో ఆక్రమణలు ఉన్నట్లు అధికారికంగా గుర్తించి నివేదిక సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సమాచార హక్కు చట్టం (RTI) ద్వారా లభించిన అధికారిక పత్రాల ప్రకారం, అప్పటి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి ఆయేషా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, చెరువు పరిధిలో ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం సంబంధిత తహసీల్దార్‌కు అధికారికంగా నివేదిక పంపిస్తూ, ఎన్‌క్రోచ్‌మెంట్ చట్టం ప్రకారం సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు.





అయితే ఆ నివేదిక సమర్పించి రెండేళ్లు గడిచినా, చెరువు సర్వే పూర్తి కావడం గానీ, ఆక్రమణల తొలగింపు గానీ జరిగినట్లు కనిపించకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. ప్రభుత్వ భూములు, చెరువులు, జలవనరులను పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉన్నప్పటికీ, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామస్థులు మాట్లాడుతూ, ఎర్రచెరువును వెంటనే అధికారికంగా సర్వే చేసి, ఆక్రమణలు ఉన్నట్లు తేలితే ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా చట్టప్రకారం తొలగించాలని కోరుతున్నారు. చెరువుల పరిరక్షణ వల్ల భూగర్భ జలాలు, సాగునీటి వనరులు, పర్యావరణ సమతుల్యతకాపాడబడుతాయని వారు గుర్తు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసి పెండింగ్‌లో ఉన్న చర్యలను వేగవంతం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి



చేస్తున్నారు. "రెండేళ్ల క్రితమే ఆక్రమణలు గుర్తిస్తే... ఇప్పటికీ చర్యలు ఎందుకు లేవు?" అనే ప్రశ్నకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**● ప్రాణదాతలైన వైద్యుల సేవలు వెలకట్టలేనివని ● మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్**

**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 1:** సమాజంలో డాక్టర్లకు దేవునితో సమానమైన స్థానం ఉందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ అన్నారు. ఓ జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారు పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ, ఇతర అత్యవసర సమయాల్లోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి హను బాయ్, కో ఆప్షన్ నెంబర్ బాబా షరీఫ్, డిసిసి కార్యదర్శి చింతల సాయిలు, యువజన కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.,



# అర్హులందరికీ అందరికి ఓటు హక్కు కల్పించాలి



**తొలి అక్షరం/మహాదేవపూర్, జూలై 1:** ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభమని, అర్హులైన ఒక్క ఓటరైనా జాబితాలో నుంచి తప్పిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచించారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, మెట్‌పల్లి, చంద్రుపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలోని వివరాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, జాబితాలో ఎలాంటి తప్పులు, లోపాలు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మాజీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి కేదారి గీత, మాజీ మండల యువజన అధ్యక్షుడు యండి అలీం ఖాన్, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, సీనియర్ నాయకులు కలికోట దేవేందర్, తోట మనోజ్, శ్రీపతి అర్జున్, సుంకే మధు, కళ్యాణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో భరోసా CDEW ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం


**● మహిళల భద్రత, కుటుంబ సమస్యల పరిష్కారానికి భరోసా కేంద్రం డీసీపీ శిరీష రాఘవేందర్ ● బాధితులు భయపడకుండా సేవలను సద్వినియోగం చేసుకోవాలి డీసీపీ పిలుపు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01:** మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ గృహహింస, లైంగిక వేధింపులు, కుటుంబ కలహాలు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఒకే చోట సమగ్ర సేవలు అందించేందుకు తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా CDEW ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ను బుధవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ శిరీష రాఘవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మహిళలు మరియు ఇతర బాధితులు ఎదుర్కొంటున్న కుటుంబ, సామాజిక సమస్యలకు చట్టపరమైన సలహాలు, మానసిక పరామర్శ, కుటుంబ కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సహాయ సేవలను ఈ కేంద్రం ద్వారా ఒకే చోట అందిస్తామని తెలిపారు. బాధితులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రజలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులో ఉండే సేవలను వినియోగించుకోవచ్చని డీసీపీ తెలిపారు. మహిళల భద్రత, కుటుంబ సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, పోలీసు అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే CDEW ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కౌన్సిలర్ ప్రసన్న లక్ష్మి, రిసెప్షనిస్ట్ అనితతో పాటు ఇతర సిబ్బంది కూడా హాజరయ్యారు.





# పుస్కుపలిలో ఓటరు జాబితా సవరణ దరఖాస్తుల పంపిణీ



**తొలి అక్షరం/మహాదేవపూర్, జూలై 1:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని పుస్కుపల్లి గ్రామంలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి ప్రతినిధులు సుంకరి సీతయ్య, సతీష్ పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని, అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వి.బి. గ్రామ్ జీ2025 రద్దు చేయాలి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎన్‌పీఆర్‌డీ నిరసన

**వికలాంగుల ఉపాధి హక్కులకు భంగం కలిగించే విధానాన్ని ఉపసంహరించాలి**

**ఆశన్న భుజంగారెడ్డి**

**ప్రతి వికలాంగుడికి 200 రోజుల ఉపాధి, రూ.800 కూలీ ఇవ్వాలి ఎన్‌పీఆర్‌డీ డిమాండ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01:** కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి అమలు చేయనున్న వి.బి. గ్రామ్ జీ2025 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి మాట్లాడుతూ,




గత 12 ఏళ్లుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. తగిన నిధులు కేటాయించకుండా పనిదినాలను తగ్గించడం, వి.బి. గ్రామ్ జీ2025 పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని వికలాంగుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వికలాంగులకు సంవత్సరానికి 150 రోజుల ఉపాధి లభించేదని, కొత్త విధానంలో వ్యవసాయ సీజన్‌లో 60 రోజులపాటు పనులు నిలిపివేయడం అన్యాయమని అన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు భరించే విధానం రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం మోపుతుందని పేర్కొన్నారు. గ్రామీణ నిరుద్యోగాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించిన నరేగా పథకాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని కోరారు. ప్రతి వికలాంగుడికి జాబ్ కార్డు మంజూరు చేసి సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పించాలని, రోజువారీ కూలీని రూ.800కు పెంచాలని డిమాండ్ చేశారు. వి.బి. గ్రామ్ జీ2025 విధానాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సహారా, యాదయ్య, వెంకటయ్యతో పాటు పలువురు వికలాంగుల హక్కుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# కూలిన గోడను పరిశీలించిన సర్పంచ్ సరిత




**తొలి అక్షరం/మహాదేవాపూర్, జూలై 1:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో పూతల కృష్ణకర్ నివాసం ఉంటున్న రేకుల షెడ్డు ఇంటి గోడ బుధవారం కూలిపోయింది. ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సరిత ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గోడ కూలిన విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం, నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆపదలో ఆదుకున్న సేవ సంఘం




**తొలి అక్షరం/మహాదేవపూర్, జూలై 1:** అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి అండగా నిలుస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామానికి చెందిన గోమాస ధర్మయ్య కుటుంబానికి గ్రామీణాభివృద్ధి సేవా సంఘం (రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ) రూ.50 వేల విలువైన మేకలను అందజేసి ఉపాధి కల్పించింది. ధర్మయ్యకు ఒక ఎకరం సొంత భూమి ఉండగా, మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి, వరి పంటలను సాగు చేశారు. అయితే అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతినడంతో ఆశించిన దిగుబడి రాక, సాగు కోసం చేసిన సుమారు రూ.5 లక్షల అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురై 2024 జనవరి 11న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మయ్య మృతితో భార్య రాజమ్మ, కుమారుడు రాజబాబు, కుమార్తె సింధూజ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో జీవనం సాగిస్తున్నారు. ఈ విషయాన్ని రైతు స్వరాజ్య వేదిక నాయకులు గ్రామీణాభివృద్ధి సేవా సంఘం దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన సంఘం కుటుంబానికి ఉపాధి మార్గంగా రూ.50 వేల విలువైన మేకలను అందించింది. ఈ కార్యక్రమానికి రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బన్నూరి కొండల్ రెడ్డి, ముక్కపుచ్చుకొని అయిలన్న సమన్వయం వహించగా, కొండగొర్ల సంతోష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఇ.ఎల్.వి. భాస్కర్

**మునుగోడు జడ్పీహెచ్ఎస్‌కు 20 కంప్యూటర్ల వరం**

**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 1:** విద్యాభివృద్ధికి తన వంతు సేవలను నిరంతరం అందిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న ఇ.ఎల్.వి. భాస్కర్ గారు మరోసారి తన విద్యాప్రేమను చాటుకున్నారు. నేడు మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థులకు ఆధునిక డిజిటల్ విద్య అందించాలనే లక్ష్యంతో ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ తరపున పాఠశాల కంప్యూటర్ ల్యాబ్‌కు 20 కంప్యూటర్లను అందజేస్తామని ప్రకటించారు. రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఈ కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇ.ఎల్.వి. భాస్కర్ గారు, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య ప్రతి విద్యార్థికి అత్యవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే సంకల్పంతో ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు. భాస్కర్ గారి ఉదారతను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కంప్యూటర్లతో పాఠశాలలో డిజిటల్ విద్య మరింత బలోపేతం అవుతుందని, విద్యార్థులలో కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించి ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇ.ఎల్.వి. భాస్కర్ గారు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు.





# ఉరివేసుకొని వ్యక్తి దుర్మరణం



**తొలి అక్షరం/పెద్దవంగర, జూలై 01:** మండలంలోని రామచద్రు తండాలోని ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన ప్రకారం రామచంద్రు తండాకు చెందిన బాదావత్ రవి (45) మద్యానికి బానిసై కుటుంబ కలహాలతో తన సొంత ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు మృతిని తల్లి బాదావత్ సోనీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మోత్కులగూడలో ఘనంగా చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం

- గ్రామ పరిశుభ్రతే లక్ష్యం.. ప్రజలకు చెత్త బుట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్





**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 01:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ఇంటింటికీ ఉపయోగపడే విధంగా చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి కుటుంబం చెత్త బుట్టలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు పంచాయతీ నిరంతరం చర్యలు చేపడుతోందని, ప్రజల సహకారంతో మోత్కులగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# స్కూల్ బస్-ద్విచక్ర వాహనం డీ




**తొలి అక్షరం/ పెద్దవంగర,జూలై01:** స్కూల్ బస్ ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై గల వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన పి ఎస్ ఆర్ ప్రైవేట్ స్కూల్ బస్ మండలంలోని రెడ్డి కుంట తండాలో స్కూల్ పిల్లలను సాయంత్రం చేరవేసే క్రమంలో దుర్గమ్మ గుడి సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వాహనంపై గల అనిల్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఈ క్రమంలో తీవ్ర గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం తొర్రూర్ పట్టణ కేంద్రం కు తరలించినట్లు తెలిపారు విషయం తెలిసిన పోలీసులు స్కూల్ బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో భూ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయండి**

**తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోంది. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం,గృహ నిర్మాణ సదుపాయం, ప్రత్యేక సంక్షేమ పథకాలు వంటి హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేసి, వారి జీవితాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, తెలంగాణ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా పిలుపునిచ్చారు.

# గొల్లపెల్లి రజనీకాంత్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

- బలపాల గ్రామంలోని నివాసానికి వెళ్లి ఆరోగ్యంపై ఆరా.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**తొలిఅక్షరం/కురవి జులై 01:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గొల్లపెల్లి రజనీకాంత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారం బలపాల గ్రామంలోని రజనీకాంత్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. రజనీకాంత్ త్వరగా, పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురవి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి, నేరడా సర్పంచ్ ఇరుగు గౌతమి - వెంకన్నలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

షాద్ నగర్ లో ఘనంగా ప్రముఖ సామాజిక వేత్త పాతూరి వెంకటరావు జన్మ దిన వేడుకలు

# శ్రామిక బడిలో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిల పంపిణీ.... నవోదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01:** ప్రముఖ సామాజిక వేత్త, పౌల్ట్రీ ఫార్మర్ పాతూరి వెంకట్రావు 72 వ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు పౌల్ట్రీ కార్మికుల పిల్లలకు నిర్వహిస్తున్న శ్రామిక బడి లో విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం షాద్ నగర్ నవోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలానే షాద్ నగర్ లో నిర్వహిస్తున్న పేదలకు పది రూపాయల భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు పాతూరి బ్రహ్మయ్య, కొర్రపాటి మోహన్రావు, కొల్లా శివ మోహన్ రావు, బండారుపల్లి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాసరావు, కొత్త ప్రభాకర్, బండారుపల్లి వెంకటేశ్వరరావు, నందు, కృష్ణారావు, గుదే శ్రీకాంత్, బొల్లినేని కోటేశ్వరరావు, పేరం అనిల్ కుమార్, కూకుట్లలక్ష్మీనారాయణ, కిలారు సాంబశివరావు, పాతూరి రామ సుబ్బారావు, మొక్కపాటి మల్లేశ్వరరావు, కొర్రపాటి వెంకటరావు, కిలారు రఘురాం, ఆలపాటి పూర్ణ, నువ్వుల నాగేశ్వరరావు, కూకుట్ల సత్యనారాయణ, పాతూరి సత్యనారాయణ, పాతూరీవిద్యాసాగర్, మన్నవ సత్యనారాయణ మూర్తి, నువ్వుల నాగేశ్వరరావు మరియు సురేష్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రంగు మురళి సన్మానించిన పెద్ద వంగర మండలం ప్రెస్ క్లబ్ నాయకులు



**తొలి అక్షరం/పెద్దవంగర జులై 1:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగ మురళి వారిని శాలువాతో సన్మానించి మండల అభివృద్ధికి పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలంలో అన్ని రకాల అభివృద్ధి చెందాలని ప్రతి కార్యకర్తతో కలిసిమెలిసి ఉండాలని మండల జర్నలిస్టుల సంఘ నాయకులు వారిని కోరడం జరిగింది జర్నలిస్టుల కోసం ఇండ్ల స్థలాలు గాని ఇందిరమ్మ ఇండ్లు గాని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గారిని కలిసి జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిక్షించాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘ అధ్యక్షులు కుమారి రామ్మూర్తి. సీనియర్ జర్నలిస్టులు కొండా సతీష్. తులసి వేణు. సుధ గాని యాకన్న. గుల్ల పెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు

# కొత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా ఏ. సాహితి రెడ్డి బాధ్యతల స్వీకారం

**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కొత్త కమిషనర్ సాహితి రెడ్డి**



**తొలి అక్షరం/కొత్తూరు, జులై 01:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఏ. సాహితి రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న ఆమెకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశమైన కమిషనర్, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న పౌర సేవలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి కొత్తూరు పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కమిషనర్ సాహితి రెడ్డి స్పష్టం చేశారు.

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత




**తొలి అక్షరం/రామన్నపేట జులై 1:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కన్నెబోయిన కిష్టయ్య కుటుంబానికి మనస్ఫూర్తిగా సానుభూతి తెలియజేస్తూ, టిఆర్ఎస్ పార్టీ తరపున రూ. 15,500 లను ఆర్థిక సాయంగా అందజేశాము. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం సతీష్ మాజీ అధ్యక్షులు ఆవుల భగవంతు చిప్పలపల్లి రవీందర్ సీనియర్ నాయకులు ఆవుల నరేందర్ ఏడో వార్డు మెంబర్ చిన్నపాక రమేష్ టిఆర్ఎస్వీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివప్రసాద్ మాజీ వార్డ్ మెంబర్ ఆవుల లక్ష్మీనారాయణ నాయకులు ఆవుల శ్రీధర్ నోముల తరుణ్ బొల్లం రాజు మానుపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# సుర్వి పద్మ మరణం బాధాకరం

**- చినపాక రమేష్ 7వ వార్డు మెంబర్**



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 1:** మండలంలోని నీర్నెముల గ్రామంలో పాము కాటుతో అకాల మరణం చెందిన 7వ వార్డుకు చెందిన సుర్వి పద్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన 7వ వార్డు మెంబర్ చినపాక రమేష్ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం సతీష్,జెట్టి శివ ప్రసాద్, ఆవుల లక్ష్మి నారాయణ,ఆవుల శ్రీధర్,సుర్వి. గణేష్, సుర్వి. నవీన్ పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు కార్యక్రమాలు చేయించాలి






**తొలి అక్షరం/రామన్నపేట జులై 1:** రామన్నపేట టు అమ్మనబోలు వెళ్లే దారి రోడ్డు మధ్యలో గుంటలు ఉన్నాయి పట్టించుకునే మేధావులు లేరు రామన్నపేట ని పట్టించుకోని ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. రామన్నపేట నుండి అమ్మనుబోలుకు బస్సు సౌకర్యం లేక స్కూల్ విద్యార్థులు స్కూలుకు రావాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారు టైం కు ఆటోలు రాకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు బస్సులు ల సౌకర్యం కల్పించాలినీ రోడ్లను మరమ్మత్తులు చేయాలని బివిస్పీ. మండల అధ్యక్షుడు నకిరేకంటి.నరేష్ తెలిపినారు.

# పుట్టినరోజు సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న గట్టు .నరేందర్

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 1:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గట్టు. నరేందర్ పుట్టినరోజు సందర్భంగామునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొనడం జరిగింది.



# గిరిజన గుండె చప్పుడు 'ఎల్‌హెచ్‌పీఎస్'..



**షాద్‌నగర్‌లో ఘనంగా 30వ ఆవిర్భావ దినోత్సవం**

**'మా తండాలుమా రాజ్యం' తర్వాత రెవెన్యూ గ్రామాల సాధనే లక్ష్యం: రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్**

**తొలి అక్షరం/షాద్‌నగర్, జూలై 1:** షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై సంఘ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన నాయకులు, వైద్యులు, విద్యావేత్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, సంఘ చరిత్రను గుర్తు చేసుకున్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ, స్వయం పాలన, సామాజిక న్యాయం కోసం ఎల్‌హెచ్‌పీఎస్ గత మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేస్తోందన్నారు. ఎన్నో ఆటంకాలు, త్యాగాలు, ఉద్యమాల ఫలితంగానే "మా తండాలుమా రాజ్యం" అనే నినాదం సాకారమై తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయని తెలిపారు. ఇది గిరిజన ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు.అయితే తండాలను పంచాయతీలుగా మార్చడం మాత్రమే ఉద్యమం లక్ష్యం కాదని, రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు పూర్తి స్థాయి రెవెన్యూ గ్రామ హోదా సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ గ్రామాలుగా గుర్తింపు పొందడం వల్ల భూముల రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం కలుగుతాయని పేర్కొన్నారు.**గోర్ బోలి భాషకు రాజ్యాంగ గుర్తింపు కల్పించాలి** లంబాడీల మాతృభాష అయిన గోర్ బోలి (బంజారా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని రాంబాల్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోట్లాది మంది మాట్లాడుతున్న ఈ ప్రాచీన భాషకు అధికారిక గుర్తింపు కల్పించడం ద్వారా భాష, సంస్కృతి పరిరక్షణకు ఊతం లభిస్తుందని అన్నారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని



మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.అదేవిధంగా గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను సమర్థంగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. **సేవలందించిన ప్రముఖులకు ఘన సన్మానం** ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన సమాజ అభ్యున్నతికి విశేష సేవలందించిన నాయకులు, వైద్యులు, విద్యావేత్తలను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మీట్టు నాయక్, వాల్యా నాయక్, విస్లావత్ చందర్ నాయక్, ఎస్. లక్ష్మణ్ నాయక్, ప్రముఖ వైద్యులు డాక్టర్ చందులాల్ రాథోడ్, నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, మోతీలాల్ నాయక్, జరుపల రాజు నాయక్, గోపాల్ నాయక్, బాబురాజ్ నాయక్, సంతోష్ నాయక్, చందర్ నాయక్, మెగావత్ రాము, సంజు నాయక్, అయోధ్య శ్రీనివాస్, రాజేష్ నాయక్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీ రాజ్ ఈఈ రాములు పదవీ విరమణ సన్మాన సభ


**ప్రజాసేవలో రాములు సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రిటైర్మెంట్ సేవకు ముగింపు కాదు.. కొత్త జీవితానికి ఆరంభం**

**తొలి అక్షరం/కేశంపేట, జులై 01:** రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శ్రీ రాములు పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన సభ నిర్వహించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై రాములును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ విరేష్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొని రాములు ప్రభుత్వ సేవలో చూపిన నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణను కొనియాడారు.



గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది మాత్రమేనని పేర్కొన్నారు. రాములు తన సుదీర్ఘ అనుభవాన్ని యువతకు, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా అందించాలని



ఆకాంక్షించారు.మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో కర్తవ్యనిష్ఠతో పనిచేసిన రాములు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాములుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# భయపెడుతున్న భూతం సర్

**తొలి అక్షరం/రామన్నపేట జులై 1:**సర్ సర్ సర్ ఈ పదమిప్పుడుభయపెడుతున్నభూతం.. నిన్నటిదాక ఈ పదం గౌరవానికి గుర్తు బతుకుకు దారి చూపే చుక్కాని నేటి నుండి ఈ పదం అర్థం మారింది ఇదిప్పుడు బతుకులు ఆగం చేసే మారణాయుధం.. కుటుంబాలను బజారుపాలు చేస్తున్న బుల్డోజర్ బండి.. సామాన్యున్ని అసమాన్యున్ని చేసిన ఓటు ఈ దేశానికి ప్రజాస్వామ్యం అందించిన ఆయుధం ఆ ఓటు ఈ రోజు సర్ పుణ్యమా అని తన అడ్రస్ కోసం ఆగమవుతుంది.. 140 కోట్ల దేశం సర్ ఒత్తిడికి శ్వాస అందక ఉక్కిరి బిక్కిరవుతుంది.. పాత గుర్తుల కోసం పాత కాగితాల కోసం పరుగులు పెడుతుంది.. బతుకు కోసమో బంధుత్వాల కోసమో ఊరు దాటినోళ్ళు ఆనవాళ్ళ కోసం ఆగమవుతున్నరు.. సర్ సర్ సర్ ఇది ఓటునుఉంచడానికా లేకుండ చేయడా నికా అన్న ముచ్చట అర్థం కాక జనాలుపార్టీలు అయోమయంలో ఉండగానే రాతలు మారి



జీరోలు హీరోలుగా హీరోలు జీరోలుగా అవతరించారు. సర్‌కు జై కొట్టేటోళ్ళు కొందరైతే నై కొట్టేటోళ్లు ఇంకొందరు ఒకటి మాత్రం నిజం సర్‌తో సర్ దర్ద్ మాత్రం స్టార్ట్ అయ్యింది...

**– డాక్టర్ ఫిరోజ్**

# వీబీజీ-రామ్‌జీ విధానాన్ని రద్దు చేసి - ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

**• రామన్నపేట మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు**


**తొలి అక్షరం/రామన్నపేట, జూలై 1:**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన వీబీజీ-రామ్‌జీ విధానాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో రామన్నపేట మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలు మండల కేంద్రంతో పాటు మునిపంపుల, కొమ్మాయిగూడెం, వెల్లంకి, ఇస్కిళ్ళ, నేర్నెముల గ్రామాల్లో జరిగాయి. స్థానిక శుభాష్ సెంటర్ లో జరిగిన నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీపీఎం మండల కార్యదర్శి, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చర్యలు చేపడుతోందని విమర్శించారు.వీబీజీ-రామ్‌జీ విధానం అమలుతో ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు అనేక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, పనిదినాలు తగ్గిపోవడంతో పాటు వేతనాల చెల్లింపుల్లో జాప్యం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు, కార్మిక సంఘాలు కలిసి ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే వీబీజీ-రామ్‌జీ విధానాన్ని ఉపసంహరించుకొని,ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, పనిదినాలను పెంచి, కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్,మండల కార్యదర్శివర్గ






సభ్యులు కందుల హనుమంతు,జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్,గొరిగే సోములు, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు,ఆవనగంటి నగేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంతేపాక శివ కుమార్,నీల అయిలయ్య,మేడబోయిన శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి జితేందర్, నాగటి ఉపేందర్, శానాగొండ రాము, ఆవనగంటి స్వామి, పాలెం అంజయ్య, జోగుల ధనలక్ష్మి, గుణగంటి మల్లేశం, బాణాల నవీన్ రెడ్డి, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆ నారాయణుని రూపమే వైద్యుడు డాక్టర్ కోట నరేష్







**తొలి అక్షరం/పెద్దవంగర జులై 1:** తెల్లని కోటులో దైవత్వం నింపుకున్నవాడు,ప్రాణాల కోసం నిరంతరం పోరాడేవాడు.తన సుఖాన్ని పక్కన పెట్టి,పరుల ఆరోగ్యమే తన ధ్యేయమని నమ్మినవాడు.అర్ధరాత్రి పిలుపు వచ్చినా అలసటను మరచి,ఆపదలో ఉన్న ప్రాణానికి ఆశాకిరణమై నిలిచేవాడు.కన్నీటిని చిరునవ్వుగా మార్చే కరుణామూర్తి,నిస్వార్థ సేవలో నిలిచే నిజమైన మహనీయుడు.కుటుంబ ఆనందాలను సైతం త్యాగం చేసి,రోగి క్షేమమే తన కర్తవ్యమని భావించేవాడు.ప్రతి గుండె చప్పుడులో ఆశను నింపుతూ,ప్రతి శ్వాసలో జీవితాన్ని వెలిగించేవాడు."వైద్యో నారాయణో హరి" అన్న మాటకుసజీవ సాక్ష్యంగా నిలిచే ప్రతి వైద్యునికిమా హృదయపూర్వక వందనాలు.మీ సేవలు మానవత్వానికి మహోన్నత ఆదర్శం.మీ చేతులు ఎన్నో ప్రాణాలకు పునర్జన్మనిస్తాయి.మీ అంకితభావం యుగయుగాలూ స్ఫూర్తిదాయకం.జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు!మానవత్వానికి మీ సేవలు చిరస్మరణీయాలు కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ మెడికేర్ హాస్పిటల్ తొర్రూర్ మేనేజ్మెంట్ నార్కూటీ రాము. కళ్లెం రాజేష్. మరియు ఆర్ ఎం పి పెద్దవంగర మండల అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం. ప్రధాన కార్యదర్శి. షతీష్. గౌరవ అధ్యక్షులు తలారి సోమన్న. పొడిశెట్టి సైదులు. వెంకన్న భూక్యా వెంకన్న. రమేష్. సంపత్. రవి. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 1:** కేతపల్లి మండలశీ కొర్లపాడు గ్రామం చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మాధగోని మహేష్ గౌడ్ వివాహ మహోత్సవంకార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య కొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు భయ్యా అంజయ్య యాదవ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం రెడ్డి మాధగోని యాదయ్య దండంపెల్లి నాగయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నకిరేకంటి మొగులయ్య



తొలి అక్షరం/రామన్నపేట జూలై 1:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నకిరికంటి. మొగులయ్య ను నియమించినందుకు ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు. నియమాకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి జిల్లా ఇన్చార్జి హృదయ్ ప్రతాప్ కి అదే విధంగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డికి కాసం వెంకటేశ్వర్లు కి గంగిడి మనోహర్ రెడ్డి కి బూర నర్సయ్య గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు. నాపై పూర్తి నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించినందుకు నా వంతు కృషిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో ముందుకు తీసుకుపోయేందుకు ఒక సైనికుడిలా పని చేస్తానని. గతంలో బిజెపి జిల్లా కార్యదర్శి గా జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగింది అదేవిధంగా నకరేకల్ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందినీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన సందర్భంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు జిల్లా పదాధికారులు పై స్థాయి నాయకులందరూ హర్షం వ్యక్తం చేయడం జరిగిందినీ తెలిపినారు.

# పాముకాటుతో మహిళ మృతి



తొలి అక్షరం/రామన్నపేట జూలై 1: నీర్నేముల గ్రామానికి సుర్వి అశోక్ అక్క అయిన సుర్వి పద్మ, వయస్సు:58 సంవత్సరాలు, తన గ్రామం లో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తుంది, తేది 30.06.2026 రోజు సాయంత్రం 04.00 గంటల సమయం లో ఉతికిన బట్టలను తన ఇంటి వెనుకాల ఉన్న ఖాళి స్థలం లో ఉన్న సెంట్రింగ్ చేక్కలపై అరవేస్తుండగా అదే సమయం లో ఒక గుర్తు తెలియని పాము ఎడమ కాలు మడమ పై కాటు వేయడంతో ఆమె ను రామన్నపేట ఆసుపత్రికి చికిత్స గురించి పిర్యాది కొడుకు మహేష్ తరలించిగా అక్కడ చికిత్స అనంతరం ఆమె ను మెరుగైన చికిత్స గురించి నల్లగొండ లోని ప్రభుత్వ హాస్పిటల్ కు సాయంత్రం అందజ 06.00 గంటల సమయం లో తరలించగా అక్కడ పరీక్షించగా అప్పటికి మరణించినాడని నిర్ధారించినారని పిర్యాదు రాగా అక్కడే కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేపించి మృతదేహాన్ని పిర్యాది కి అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.

నీ కష్టం...
నీ కష్టం ఎవరికీ
చెప్పకు...
వినేవారి కళ్లలో అది ఓ
చిన్న కథ మాత్రమే,
కానీ భరించే నీ
హృదయంలో
అది ప్రతిరోజూ రగిలే
అగ్నిగుండం.
నీ కన్నీటి విలువ
నీ చెంపను తడిపిన
బిందువుకే తెలుసు,
నీ గుండె నొప్పి లోతు
నీ నిశ్శబ్ద రాత్రులకే
వినిపిస్తుంది.
లోకం ఓదార్పు మాటలు
చెబుతుంది...
కానీ నీ భారాన్ని
ఎవరూ తమ భుజాలపై
మోసి చూడరు.
అందుకే...
నీ బాధను నీ బలంగా
మార్చుకో,
నీ గాయాలను నీ
గెలుపుకు మెట్లుగా
చేసుకో.
ఒక రోజు...
నిన్ను చిన్నచూపు చూసిన
వారే
నీ విజయానికి చప్పట్లు
కొడతారు.

– జాను



# తుమ్మలపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం
- గ్రామీణాభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అభినందనీయం
- జిల్లేడు చౌదరిగుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో జిల్లేడు చౌదరిగూడెం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో గ్రామంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఈ పనులు పూర్తయితే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ సనా సలీం అర్షద్, డిప్యూటీ సర్పంచ్ పిట్ట చంద్రశేఖర్, తాలూకా మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ రజిత వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటనరసింహారెడ్డి, కిసాన్ సెల్ నాయకులు, ఎల్కగూడెం సర్పంచ్ బంధయ్య, లచ్చంపేట్ సర్పంచ్ సునీత రాములు, మాజీ సర్పంచ్‌లు నర్సింహులు, సలీం, యాదయ్య, నవీన్ గౌడ్, బంగారు అంజయ్య, ఆజాం పటేల్, రసూల్, యేసయ్య, అభిషేక్, రాజు, సాయన్న, డానియల్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (PGSAI) జాతీయ ఉపాధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ నియామకం.



తొలి అక్షరం/వలిగొండ జులై 01: ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (PGSAI) సంస్థ జాతీయ నాయకత్వం, శ్రీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారిని జాతీయ ఉపాధ్యక్షుడు (మెయిన్ బాడీ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక, విద్యా రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.సామాజిక సేవ, విద్యా అభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కుమ్మర సామాజిక వర్గానికి చెందిన దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారికి ఈ పదవి దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ అత్యున్నత బాధ్యతను అప్పగించిన ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు."నాపై విశ్వాసం ఉంచి ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (PGSAI) జాతీయ ఉపాధ్యక్షుడు (Main Body) గా నియమించిన జాతీయ అధ్యక్షులు శ్రీ కమల్జీత్ సింగ్ గారికి, జాతీయ నాయకత్వానికి, యువజన విభాగ జాతీయ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎం. అరుణ్ కుమార్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.' 'అలాగే దేశవ్యాప్తంగా యువత, మహిళలు, రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం మరియు సేవా భావనను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. "సంస్థ బలోపేతం యువత సాధికారత సామాజిక న్యాయం ప్రజా సంక్షేమం" నా యొక్క ధ్యేయం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంస్థను గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మరింత విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో తో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ నియామకంపై రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుమ్మర సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ అందరి సహకారం, ఆశీస్సులతో సంస్థ అభివృద్ధికి నా వంతు సేవలను అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను."హృదయపూర్వక ధన్యవాదాలతోదరిపల్లి ప్రవీణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షుడు.

# ఆర్థిక పునరుజ్జీవన శిల్పి పి.వి

- డా. కె. కేశవరావు
- ఘనంగా భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జయంతి వేడుకలు
- పాల్గొన్న ప్రముఖులు, విద్యావేత్తలు
- శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నివాళులు




తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై 1: భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సభకు విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి అధ్యక్షత వహించగా, ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ డా. వి. కిషన్‌రావు గౌరవ అతిథిగా, పి.వి. నరసింహారావు కుమారుడు పి.వి. ప్రభాకర్‌రావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.1991లో దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో పి.వి. నరసింహారావు తన దూరదృష్టి, ధైర్యవంతమైన ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక రంగంలో గౌరవనీయమైన స్థాయికి తీసుకెళ్లారని డా. కె. కేశవరావు కొనియాడారు.ఆయన భారత ఆర్థిక పునరుజ్జీవనానికి శిల్పి అని, ఆయన చేపట్టిన సంస్కరణలు నేటికీ దేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన డా. కె.వి. రమణాచారి మాట్లాడుతూ...పి.వి. అసాధారణ రాజనీతిజ్ఞుడు, గొప్ప పండితుడు, బహుభాషా కోవిదుడు మరియు సాహితీవేత్త అని కొనియాడారు. ప్రజాజీవితంలో ఆయన పాటించిన నిజాయితీ, పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలు భారత చరిత్రలోనే కాకుండా, తెలుగు ప్రజల హృదయాల్లోనూ ఆయనను చిరస్థాయిగా నిలిపాయని అన్నారు. గౌరవ అతిథి డా. వి. కిషన్‌రావు మాట్లాడుతూ.. విద్య, పరిశోధన, సాహిత్యం, భాషల అభివృద్ధికి పి.వి. అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. భారతీయ, విదేశీ భాషలపై ఆయనకు ఉన్న అపారమైన పట్టు ఆయన మేధస్సుకు నిదర్శనమన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని జ్ఞాన సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### జీవితాంతం విద్యార్థిగానే కొనసాగారు: పి.వి. ప్రభాకర్‌రావు

మా తండ్రి జ్ఞానాన్నే మనిషి సంపాదించగల అత్యంత విలువైన సంపదగా భావించేవారు అని పి.వి. కుమారుడు పి.వి. ప్రభాకర్‌రావు స్మరించుకున్నారు.

### బలమైన పునాది:

ఆధునిక ఆర్థిక శక్తిగా, ఐటీ రంగంలో ప్రపంచస్థాయి దేశంగా భారతదేశం ఎదగడానికి పి.వి. బలమైన పునాది వేశారు.

### బహుముఖ ప్రజ్ఞాశాలి:

రాజకీయాలకే పరిమితం కాకుండా ఆర్థిక శాస్త్రం, సాహిత్యం, చరిత్ర, తత్వశాస్త్రం, ఖగోళశాస్త్రం వంటి అనేక రంగాల్లో ఆయనకు విశేష ఆసక్తి ఉండేది.

### యువతకు పిలుపు:

చివరి వరకు నిరంతరం అధ్యయనం చేస్తూ జీవితాంతం విద్యార్థిగానే కొనసాగిన పి.వి.దేశభక్తి, క్రమశిక్షణ, నిజాయితీ, దేశసేవ వంటి ఆదర్శాలను యువత అనుసరించాలని పిలుపునిచ్చా రు. సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షులు డా. జితేందర్ రావు తనుగులతో పాటు పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, రచయితలు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, పి.వి. అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. భారతరత్న పి.వి. నరసింహారావు జీవితం, సేవలు, వారసత్వం భావితరాలకు నిరంతర స్ఫూర్తిగా నిలుస్తాయని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

# షూటింగ్ చేస్తూ ఎంబీబీఎస్ పరీక్షలు రాశా: శ్రీలీల

నటి శ్రీలీల తన సినీ కెరీర్‌తో పాటు వైద్య విద్యను ఎలా కొనసాగించిందో వెల్లడించింది. 'డాక్టర్స్ డే' సందర్భంగా మాట్లాడుతూ 'వైరల్ వయ్యారి' పాట చిత్రీకరణ జరుగుతున్న సమయంలో కూడా ఎంబీబీఎస్ పరీక్షలకు ప్రాధాన్యం ఇచ్చానని తెలిపింది."డాక్టర్ కావడం నా చిన్ననాటి కల. అదే నా అతిపెద్ద అభిరుచి. 'వైరల్ వయ్యారి' షూటింగ్ జరుగుతున్న సమయంలో కూడా నా ఎంబీబీఎస్ పరీక్షలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను. షూటింగ్ పూర్తయ్యాక వెంటనే ప్రాక్టికల్స్‌కు వెళ్లేదాన్ని. మధ్యలో విరామం దొరికితే మళ్లీ సెట్స్‌కు వచ్చి షూటింగ్‌లో పాల్గొనేదాన్ని. ఇది అంత సులభం కాదు. కానీ వైద్య విద్య నాకు ఎంతో విలువైనది" అని శ్రీలీల చెప్పింది.'వైరల్ వయ్యారి' పాట 'జూనియర్' సినిమాలోనిది. ఈ చిత్రంలో కిరీటి రెడ్డి హీరోగా నటించగా, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సాయి కొర్రపాటి నిర్మించారు. ప్రస్తుతం శ్రీలీల పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్', తమిళ చిత్రం 'పరాశక్తి', అలాగే అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ హిందీ రొమాంటిక్ మ్యూజికల్ చిత్రంలో నటిస్తోంది.



# 'హైలెస్సో'లో శివాజీ పాత్ర రివీల్.. విలన్‌గా 'లైలం బాబు' లుక్ విడుదల

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'హైలెస్సో' సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. సినిమాలో ఆయన పాత్ర పేరును కూడా వెల్లడించింది.ఈ చిత్రంలో శివాజీ 'లైలం బాబు' అనే శక్తిమంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. 'ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో త్వరలో పెద్ద తెరపై కనిపిస్తారు' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ వజ్ర వారాహి సినిమాస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఏ నోబడీ' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న శివాజీ, ఈ సినిమాలోనూ మరోసారి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు.దర్శకుడు ప్రసన్న కుమార్ కోటకు ఇది తొలి చిత్రం. గతేడాది సెప్టెంబర్‌లో సంప్రదాయ పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సుడిగాలి సుధీర్‌కు హీరోగా ఐదో సినిమా. ఇప్పటికే హీరోయిన్ నక్షా శరణ్ పోషిస్తున్న 'జెస్సీ' పాత్రను కూడా చిత్రబృందం పరిచయం చేసింది. నటాషా సింగ్, నక్షా శరణ్ కథానాయికలుగా నటిస్తుండగా, కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బేవర దుహిత శరణ్య కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.వ్యవసాయ కుటుంబాల్లో తరచూ వినిపించే స్థానిక పలుకుబడి నుంచే 'హైలెస్సో' అనే టైటిల్‌ను తీసుకున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలు, త్యాగం, సంఘర్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచింది.ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్, రచయితగా చింతా శ్రీనివాస్ పని చేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.



# ఢిల్లీ హైకోర్టులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ



ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 134 సినిమాల పాటల యాజమాన్య హక్కులకు సంబంధించిన కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో జారీ చేసిన మధ్యంతర నిషేధాజ్ఞను ఎత్తివేయాలని ఆయన దాఖలు చేసిన అభ్యర్థనను కోర్టు పూర్తిగా తిరస్కరించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులు యథాతథంగా కొనసాగనున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ వివాదంలో ప్రముఖ సంగీత సంస్థ 'సారేగామ' రంగంలోకి దిగి, ఆ 134 చిత్రాల్లోని పాటలపై పూర్తి కాపీరైట్ హక్కులు తమకే ఉన్నాయని, తాము చట్టబద్ధంగానే వాటిని పొందామని కోర్టుకు తెలిపింది. మరోవైపు, సదరు సినిమాలకు తానే ప్రాణం పోశానని, తాను స్వరపరిచిన పాటలపై మరెవరికో హక్కులు ఉండటం ఏంటని, వాటిపై తనకు కూడా పూర్తి అధికారాలు ఉంటాయని ఇళయరాజా గట్టిగా వాదిస్తున్నారు. ఈ కాపీరైట్ అంశంపై ఇరు పక్షాల మధ్య గత కొంతకాలంగా న్యాయపోరాటం నడుస్తోంది.మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలన్న ఇళయరాజా అప్పీల్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ఆదేశాలను ఎత్తివేయాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. ఈ కాపీరైట్ వివాదంపై పూర్తిస్థాయి విచారణ జరిగి, తుది తీర్పు వెలువడే వరకూ ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులే కొనసాగుతాయని వెల్లడించింది. భారతీయ సంగీత పరిశ్రమలో ఒకేసారి ఇన్ని సినిమాల పాటల హక్కులపై వివాదం రేగడం ఇదే మొదటిసారి కావడంతో, ఈ కేసు తుది తీర్పు భవిష్యత్తులో కాపీరైట్ చట్టాల విషయంలో అత్యంత కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అఖిల్ 'లెనిన్'.. కలిసొస్తుందా?



అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన లెనిన్ సినిమా ట్రైలర్ విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో భారీ చర్చ మొదలైంది. చాలా కాలంగా సరైన విజయాన్ని ఎదురుచూస్తున్న అఖిల్ కు సినిమా కీలకంగా మారడంతో ట్రైలర్ పై అందరి దృష్టి పడింది. అయితే ట్రైలర్ కు వస్తున్న రెస్పాన్స్ లో ఆసక్తికరమైన అంశం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అదే.. సినిమా కథను ట్రైలర్ లోనే ఎక్కువగా చూపించారా? అనే చర్చ. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా రాయలసీమ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో సాగే యాక్షన్ డ్రామాగా కనిపిస్తోంది. ట్రైలర్ లో అఖిల్ ను గతంలో కనిపించని రా అండ్ రస్టిక్ లుక్ లో చూపించారు. స్థానిక యాస, మాస్ యాక్షన్, ఎమోషనల్ సీన్స్, తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు బలం చేకూర్చాయి. దీంతో సినిమా కమర్షియల్ గా మంచి స్థాయిలో ఉండొచ్చనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఏర్పడింది

అయితే ట్రైలర్ ను మరో యాంగిల్ లో చూసేవాళ్లు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కథలో కీలక జర్నీ దాదాపు మొత్తం ట్రైలర్ లోనే చూపించారని వారు అంటున్నారు. హీరో సాధారణ వ్యక్తిగా కనిపించడం, అతని జీవితంలో విషాదం, ఆ తర్వాత రివెంజ్ కోసం చేసే పోరాటం, చివరికి మెయిన్ విలన్ తో తలపడే స్థాయి వరకు కథ ఎలా సాగుతుందో ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోందని అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా ట్రైలర్ అంటే ఆసక్తి పెంచాలి కానీ కథ మొత్తాన్ని చెప్పకూడదని చాలామంది భావిస్తారు. ముఖ్యంగా థ్రిల్లింగ్ మూమెంట్స్, ట్విస్టులను దాచిపెడితేనే ప్రేక్షకుడు థియేటర్ కు వెళ్లినప్పుడు కొత్త అనుభూతి పొందుతాడని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో లెనిన్ ట్రైలర్ మాత్రం ఆ సస్పెన్స్‌కు పెద్దగా అవకాశం ఇవ్వలేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దీనిని మేకర్స్ ప్లాన్ దా తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయమూ ఉంది.ఇటీవల ఆడియన్స్ స్టార్ హీరోలు చూసి థియేటర్లకు రావడం లేదు. కథలో బలం ఉందనే నమ్మకం కలిగితేనే వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. అందుకే కథలోని ఎమోషన్ ను ముందుగానే చూపించి ప్రేక్షకుల్లో విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ట్రైలర్‌ను కట్ చేసి ఉండొచ్చని కొందరు చెబుతున్నారు. అయితే ఇలాంటి ప్రయత్నం సక్సెస్ కావాలంటే సినిమా ఎగ్జిక్యూషన్ చాలా బలంగా ఉండాలి. ట్రైలర్ లో కనిపించిన సీన్స్ కంటే థియేటర్ లో మరింత ఎఫెక్టివ్ ట్రీట్మెంట్, ఎమోషన్స్, యాక్షన్ ఎలివేషన్స్ ఉంటేనే ప్లాన్ వర్కౌట్ అవుతుంది. లేదంటే ప్రేక్షకుడు ముందే కథ అర్థమైపోయిందనే భావనతో కొంత నిరాశ చెందే అవకాశమూ ఉంటుంది. ఏదేమైనా ఇప్పుడు లెనిన్ ట్రైలర్ సినిమా గురించి అందరూ మాట్లాడుకునేలా చేసింది.

# యశ్ 'టాక్సిక్' నుంచి పవర్‌ఫుల్ గ్లింప్స్.. ఇది పెద్దలకు మాత్రమే!




రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. ఈ సినిమా నుంచి తాజాగా ఓ ఆసక్తికరమైన గ్లింప్స్ వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల చేసింది. 'లేడీస్ & లేడీస్' పేరుతో రిలీజ్ చేసిన ఈ వీడియో, సినిమాలోని మహిళా పాత్రలను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.ఈ వీడియో సినిమాలోని డార్క్, స్టైలిష్ ప్రపంచాన్ని ఆవిష్కరించింది. పవర్, మిస్టరీ, యాటిట్యూడ్‌తో నిండిన ఈ గ్లింప్స్‌లో హీరోయిన్ల లుక్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా, "పిల్లలు దూరంగా ఉండండి.. తల్లిదండ్రులు మీ పిల్లలను దూరంగా ఉంచండి.. తాతయ్యలు, మీ మనవళ్లను దూరంగా ఉంచండి.. ముత్తాతలు, మీ సొంత రిస్క్‌తో చూడండి" అంటూ వీడియో మొదట్లోనే ఇచ్చిన హెచ్చరిక, సినిమా ఎంత బోల్డ్‌గా, వైల్డ్‌గా ఉండబోతుందో స్పష్టం చేసింది. ఈ వీడియోలో కనిపించిన నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి తమ ప్రజెన్స్‌తో ప్రతి ఫ్రేమ్‌ను డామినేట్ చేశారు. నయనతార ఎంతో తీవ్రమైన, దృఢమైన పాత్రలో కనిపిస్తుండగా, కియారా అద్వానీ ఆకర్షణీయమైన, విషాదభరితమైన ఎనర్జీతో ఆకట్టుకుంది. అలాగే, తారా సుతారియా ఉల్లాసంగా, రుక్మిణి వసంత్ తీవ్రమైన లుక్‌లో, హ్యూమా ఖురేషి ఆకర్షణీయమైన స్టీలీ గ్లింప్స్‌తో తమ పాత్రల తీరును తెలియజేశారు. దీనికి తోడు ఓ మహిళ చెప్పే వాయిస్ ఓవర్ వీడియోకి మరింత మిస్టరీని జోడించింది.కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అనంతరం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్ట్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.